
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
ఆదివారం 29 జూన్ 2025

యాచారంలోని నర్సరీలో సిద్ధంగా ఉన్న మొక్కలు



లక్ష్యం 78.54 లక్షలు



వన మహోత్సవానికి ఏర్పాట్లు

రాష్ట్రంలో పచ్చదనం పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ తెలంగాణకు హరితహారం పేరుతో తొమ్మిది విడతలుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదో విడతలో వన మహోత్సవం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ సారి 11 విడతలో వన మహోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. వివిధ శాఖలకు ఈ కార్యక్రమ బాధ్యతలు అప్పగించింది.

- నర్సరీల్లో మొక్కలు సిద్ధం
- శాఖల వారీగా టార్గెట్లు ఖరారు
- పూలు, పండ్ల మొక్కల పంపిణీ
- ఐదేళ్ల నుంచి తగ్గుతున్న లక్ష్యం

రంగారెడ్డి అర్బన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. 11 విడతలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు సిద్ధం చేశారు. వానలు కురవడమే ఆలస్యం.. మొక్కలు నాటేందుకు డీఆర్డీఏ, అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువుగట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్యశాలలు, కళాశాలలు, పాఠశాలల ఆవరణల్లో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ప్రజలు, రైతులు అడిగిన మొక్కలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ ఏడాది జిల్లాలో 78.54 లక్షలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో

మిగతా 8వ పేజీలో...

ఏటేటా తగ్గుతున్న టార్గెట్

మొక్కలు నాటే లక్ష్యం ఏటేటా తగ్గుతోంది. 2016-17లో 73.75 లక్షలు, 2016-17లో 139.24 లక్షలు, 2017-18లో 71.04 లక్షలు, 2018-19 సంవత్సరంలో 86.12 లక్షలు, 2019-20 సంవత్సరంలో 105.42 లక్షలు, 2020-21లో 102.74 లక్షలు నిర్దేశించారు. 2021-22 నుంచి లక్ష్యం మరింత తగ్గుతూ వస్తోంది. 2021-22లో 89.24 లక్షలు, 2022-23లో 81.41 లక్షలు, 2023-24 సంవత్సరంలో 85.06 లక్షలు, 2024-25 సంవత్సరంలో 80.02 లక్షలు నిర్దేశించగా ఈ ఏడాది 78.54 లక్షలు మొక్కలు నాటేలా లక్ష్యం పెట్టుకున్నారు.



సమృద్ధిగా వర్షాలు కురువగానే..



సమృద్ధిగా వర్షాలు కురవగానే వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే ఆయా శాఖలకు టార్గెట్ నిర్దేశించాం. నర్సరీల్లోని మొక్కలను పంపిణీ చేసేందుకు సిద్ధం చేశాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నాటిన ప్రతీ మొక్కను కాపాడేందుకు ప్రత్యేక సంరక్షణ చర్యలు తీసుకుంటాం.

- శ్రీలత, డీఆర్డీఏ పీడీ



ఇబ్రహీంపట్నం కోర్టు కాంప్లెక్స్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్

కోర్టు సముదాయ నిర్మాణానికి కృషి

» జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్

ఇబ్రహీంపట్నం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నంలోని కోర్టు కాంప్లెక్స్‌ను శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్ సందర్శించారు. ఇక్కడ మౌలిక సదుపాయాలను పరిశీలించిన అనంతరం ఆయన కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కోర్టు భవనాలు సరిపడక మండల పరిషత్ భవనాల్లో కొనసాగుతున్నాయని, క్యాంటీన్ లేదని, ఫ్యామిలీ కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరముందని న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నూతన కోర్టు సముదాయ నిర్మాణానికి కోసం ఇబ్రహీంపట్నం చెరువు కట్ట కింద కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఇక్కడి సమస్యలను హైకోర్టు దృష్టికి తీసుకెళ్తానని జిల్లా జడ్జి తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి రీటా లాల్‌చంద్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యశ్వంత్‌సింగ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముద్దం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అరిగె శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు వసతులు కల్పిస్తాం

» అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్
» మహేశ్వరం మెడికల్ కాలేజీ తనిఖీ



వైద్య కళాశాల సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ఆదిభట్ల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. ఆదిభట్ల మున్సిపల్ మంగల్‌పల్లి భారత్ ఇంజనీరింగ్ కాలేజీలో కొనసాగుతున్న మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో సునీతారెడ్డితో కలిసి సందర్శించారు. కళాశాల బిల్డింగ్‌ను, తరగతి గదులు, అటానమి, బయోకెమిస్ట్రీ, ఫిజియాలజీ, లైబ్రరీ, ల్యాబ్‌లను పరిశీలించారు. కాలేజీలో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. కాలేజీ ఒక దగ్గర, ప్రాక్టికల్ మరోచోట ఉండడం వలన విద్యార్థులకు కొంత అసౌకర్యం కలుగుతుందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ త్రివేణి, వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, ట్యాకుద్దీన్, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

నిర్ధవెల్లి మీదుగా బస్సులు నడపాలి



ఆర్టీసీ సీఐ సుధాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

కేశంపేట, జూన్ 28(ఆంధ్రజ్యోతి): బస్సులు లేక నిర్ధవెల్లి, శ్యామ్ రావు తండాల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ఆమనగల్లు వెళ్లే బస్సులను నిర్ధవెల్లి మీదుగా నడపాలని గ్రామస్తులు షాద్‌నగర్ డిపో మేనేజర్ ఉషను కోరారు. ఈమేరకు శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో మేనేజర్‌ను కలిసి విన్నవించారు. నిర్ధవెల్లి, శ్యామ్ రావు తండాలకు చెందిన విద్యార్థులు పై చదువుల కోసం షాద్‌నగర్ పట్టణానికి వెళ్తుంటారని, గ్రామం నుంచి బస్సులు లేకపోవడంతో ఐదు కిలోమీటర్లు నడిచి వెళ్లి లేమామిడి వద్ద బస్సులు ఎక్కాల్సివస్తుందని తెలిపారు. గతంలో బస్సులు నడిచేవని అన్నారు. అనంతరం అక్కడే ఉన్న ఆర్టీసీ సీఐ సుధాకర్‌కు వినతిపత్రం అందించారు. షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ రెడ్డి, గ్రామస్తులు అవ్వారి ఉమాపతి, నాగరాజు, ఎండీ ఆమేర్, శ్రీశైలం, ఖాజాపాషా, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

ఉమ్మడి జిల్లా రైతులకు 50 ఎకరాల వరకు డ్రిప్ అందిస్తాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. దేవుని ఎర్రవల్లిలో మెగా ప్లాంటేషన్

రంగారెడ్డి అర్బన్ జూలై 28 (ఆంధ్రజ్యోతి) : ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లిలో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర హార్టికల్చర్, సెరికల్చర్ డైరెక్టర్ యాస్మిన్‌బాషా, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి మంత్రి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. అనంతరం రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతీ రైతు ఆయిల్ పామ్ సాగు చేసుకోవాలని, ఈ పంటతో వేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధ్యమని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ కంపెనీ ఏర్పాటుకు అనువైన భూమిని ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆయిల్‌పామ్ అధిక విస్తీర్ణంలో సాగు చేసిన రైతులకు డ్రిప్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. హార్టికల్చర్ నిబంధనల మేరకు 12ఎకరాల వరకు మాత్రమే డ్రిప్ ఇస్తారని చెప్పారు. అలా కాకుండా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రైతులకు 50 ఎకరాల వరకు ఎలాంటి షరతులు లేకుండా అందిస్తామని చెప్పారు. డ్రిప్ పైపులపై కూరగాయల రైతులకు కూడా సబ్సిడీ ఇవ్వనున్నట్లు చెప్పారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. సేంద్రియ ఎరువు కోసం ప్రతీ

మిగతా 8వ పేజీలో...



మాట్లాడుతున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

గుడిమల్కాపూర్ మార్కెట్‌ను అజీజ్‌నగర్‌కు మార్చాలి..

» ఎమ్మెల్యే కాలె యాదయ్య

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌ను అజీజ్‌నగర్‌కు మార్చాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య కోరారు. గుడిమల్కాపూర్ మార్కెట్‌లో దళారి వ్యవస్థ విపరీతంగా పెరిగిపోయిందన్నారు. పశ్చిమ రంగారెడ్డి జిల్లాలో రైతులు ఎక్కువగా కూరగాయలు పండిస్తున్నారని, గుడి మల్కాపూర్ రైతులకు దూరమైందని తెలిపారు. రైతులకు అందుబాటులో మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. అలాగే ఎలాంటి షరతులు లేకుండా రైతులకు డ్రిప్ పరికరాలు అందించాలని కోరారు. జిల్లాలో 3760 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 1961 ఎకరాల్లో సాగు చేసినట్లు తెలిపారు.



టమాట.. లాభాల పంట

7

- అన్ని కాలాల్లో వేసుకునే కాయగూర పంట
- అందుబాటులో మార్కెటింగ్ సౌకర్యం
- నష్టభయాలూ తక్కువే
- సాగుకు మొగ్గు చూపుతున్న రైతులు



కాంగ్రెస్ పాలనలో ప్రగతి కాంతులు

7

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అగ్నివీర్ ట్రైనింగ్ నుంచి యువకుడు మిస్సింగ్



సతీశ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బొక్క నర్సింహారెడ్డి, ఐ.బాల్‌రాజ్



దయ్యాల సతీశ్(ఫైల్)

» కందుకూరు మండలం బేగంపేట నివాసి
» కుటుంబ సభ్యులను పరామర్శించిన బొక్క నర్సింహారెడ్డి

కందుకూరు, జూన్28(ఆంధ్రజ్యోతి): కందుకూరు మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన దయ్యాల సతీశ్(20) అగ్నివీర్ ట్రైనింగ్‌లో ఉండగా అదృశ్యమయ్యాడు. ఇంటర్ వరకు చదివిన అతను మార్చి 2024లో అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు. ఏప్రిల్‌లో శిక్షణ కోసం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఉన్న మద్రాస్ సాపర్స్ హెచ్‌క్యూ మెగ్ అండ్ సెంటర్‌కు వెళ్లాడు. అక్కడ శిక్షణ పొందుతున్న సతీశ్‌కు ఏం జరిగిందో తెలియదు కానీ సూసైడ్ నోట్‌రాసి (తాను చనిపోతున్నట్లు స్నేహితులకు మెసేజ్ చేశాడు) ఈనెల 25న ఉదయం నుంచి కనిపించకుండా పోయాడు. ఆ కేంద్రం ఇన్‌స్పెక్టర్ విషయం గురించి సతీశ్ తల్లిదండ్రులు కొమురయ్య, సంతోషలకు ఫోన్ ద్వారా తెలియజేశాడు. సతీశ్ ఇంటికేమైనా వచ్చాడా అని ఆరా తీసినట్లు తెలిసింది. కానీ అతను స్వగ్రామానికి కూడా రాకపోవడంతో యువకుడి తల్లిదండ్రులు ఒక్కసారిగా నివ్వెరపోయారు. తన కుమారుడికి ఏమైందని ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం వారు కర్ణాటకలోని ట్రైనింగ్ కేంద్రానికి వెళ్లారు. అనంతరం కుమారుడు కనిపించడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ సభ్యులకు పరామర్శ

కాగా, సతీశ్ అదృశ్యమైన సంఘటన తెలుసుకున్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి శనివారం బేగంపేటలోని ఆయన కుటుంబ సభ్యులను స్థానిక మాజీ ఎంపీటీసీ వరికుప్పల బాల్‌రాజ్‌తో కలిసి పరామర్శించారు. ఘటన గురించి కర్ణాటక పోలీసులు, శాసన సభ్యులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. నాయకులు పర్వతాలు, మల్లేష్, రఘునందన్, అనిల్ తదితరులు ఉన్నారు.

భూధార్‌తోనే పథకాల వర్తింపు

» జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు



మాట్లాడుతున్న నర్సింహారావు

చేవెళ్ల, జూన్ 28(ఆంధ్రజ్యోతి) : 'భూధార్' ఆధారంగానే మున్ముందు ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని, కొద్దిపాటి భూమి ఉన్నా రైతులు కార్డు కోసం వ్యవసాయాధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు సూచించారు. శనివారం శంకర్‌పల్లి మండలం టంగటూర్‌లో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... రైతులకు ఆధార్ కార్డులాగా రైతులకు భూధార్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆధార్, మొబైల్ నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇలా చేయడం ద్వారా రైతులకు భూదార్ కార్డు యూనిక్ నంబర్ వస్తుందన్నారు. దీని ద్వారా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే అన్ని పథకాలు వర్తిస్తాయన్నారు. జిల్లాలో 4లక్షల 23వేల మంది రైతులు ఉన్నారని, ఇందులో ఇప్పటి వరకు 38 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. ఆయన వెంట చేవెళ్ల వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో ఏడీఏ సురేష్‌బాబు, ఏవో శంకర్‌లాల్ ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి


మంచాల మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ఎల్లమ్మ తండాలో సీసీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మంచాల, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఆయన మంచాల మండలంలో పర్యటించి నోముల, మంచాల, ఎల్లమ్మ తండా, సత్యంతండా, ఆంబోత్ తండాల్లో రూ.171.50 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రగతి పరుగులు పెడుతోందని కొనియాడారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభ్యున్నతికి మరిన్ని నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కొంగర విష్ణువర్దన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ, పీఏసీఎస్ చైర్మన్ వెదిరె హన్మంత్‌రెడ్డి, కొర్రపాండు, సాతిరి ఎల్మేష్, రమాకాంత్‌రెడ్డి, రాంరెడ్డి, చీమల జంగయ్యయాదవ్, జెనిగె వెంకటేష్‌యాదవ్, ఎడ్మ నరేందర్‌రెడ్డి, మార సురేష్, మిద్దె శ్రీనివాస్‌గౌడ్, కావలి శ్రీనివాస్, శ్రీధర్‌నాయక్, గోరె వీరేష్, జిలమోని సత్తయ్య, పాలకుర్ల చంద్రశేఖర్‌గౌడ్, ధనుంజయ్య, కారింగ్ జంగయ్యగౌడ్, ఏర్పుల రాజు, వెదిరె సికిందర్‌రెడ్డి, నాగరాజు, రాఘవ, శివ, కసరమోని రాజేష్, చేతాళ్ల సతీష్, కావలి బుగ్గరాములు, కె.నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





పరిసరాల పరిశుభ్రతకు
పట్టణ ప్రజలు సహకరించాలి



శంకర్‌పల్లిలో చెత్త తొలగించిన చోట ముగ్గులు వేసిన పారిశుధ్య సిబ్బంది

శంకర్‌పల్లి,జూన్28(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లిని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ యోగేష్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని హనుమాన్ కాలనీ ఎదురుగా, బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద ఉన్న చెత్తను తొలిగించి పారిశుధ్య సిబ్బందితో శనివారం ముగ్గులు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని, తడిపొడి చెత్తను వేరు చేసి చెత్త బండ్లలోనే వేయాలని ఆయన సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, బోధకాల వంటి రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ శంకర్‌పల్లిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

గ్రామాభివృద్ధికి కృషి

షాబాద్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మన్‌మర్రి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం కోసం రూ.2లక్షల నగదును శనివారం గ్రామస్తులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, రాములు, యాదయ్య, అనంతయ్యగౌడ్, నర్సింహులు, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మన్‌మర్రి గ్రామస్తులతో మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

మున్సిపాలిటీకి పారిశుధ్యం పట్టదా?



మురుగు నీటిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్‌లోని ఈశ్వర్‌కాలనీలో మురుగు నీటి సమస్యపై మున్సిపాలిటీ పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. షాద్‌నగర్ చౌరస్తా నుంచి సోలిపూర్ వై జంక్షన్ వరకు విస్తరించిన రోడ్డుకు ఇరువైపుల మురుగు నీటి కాలువలను నిర్మించారు. సాయిబాబాకాలనీ కమాన్ ఎదురుగా ఉన్న ఈశ్వర్‌కాలనీకి వెళ్లే రోడ్డులో కాలనీ నుంచి వచ్చే మురుగునీటికి కాలువను ఎత్తులో నిర్మించారు. దాంతో కాలనీ నుంచి వస్తున్న మురుగు నీరు చేరి రోడ్డుపక్కన కుంటలా మారింది. స్థానికులకు దుర్వాసన వస్తోంది. ఈగల, దోమల బెడద ఎక్కువైంది. కాలనీ వాసుల ఆవేదనతో శనివారం నర్సింహులు వచ్చి పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందికి ఫోన్‌చేసి, రప్పించి, పరిస్థితిని వివరించారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.



ప్లాట్ల కబ్జాకు యత్నం

● 9 ప్లాట్లకు అక్రమంగా ఫెన్సింగ్ వేసిన రియల్టర్



ప్లాట్లకు వేసిన కడీలను తొలగిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఆదిభట్ల, జూన్ 28(ఆంధ్రజ్యోతి):ఆదిభట్ల పరిధి ఎంపీపటేల్‌గూడలోని శ్రీఅంజలి టౌన్ షిప్‌లో 9ప్లాట్ల కబ్జాకు గుర్తుతెలియని రియల్టర్ యత్నిస్తున్నాడని ప్లాట్స్ ఓనర్స్ అసోషియన్ సభ్యులు వాపోయారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఎంపీపటేల్‌గూడలో సర్వే నంబర్లు 532, 556, 557లలో 26ఎకరాల్లో 2003లో శ్రీఅంజలి టౌన్‌షిప్ వెంచర్‌లో 272ప్లాట్లు చేశారు. వీటిల్లో ఎక్కువ శాతం హైదరాబాద్‌కు చెందని వారు ప్లాట్లను కొన్నారు. ఇదిలా ఉంటే గుర్తు తెలియని వ్యక్తులు వెంచర్‌లోని 9ప్లాట్లకు చుట్టు కడీలు పాతి ఫెన్సింగ్ వేశారు. విషయం తెలుసుకున్న ప్లాట్ల యజమానులు శనివారం కడీలను పెకిలించేశారు. ఈ సందర్భంగా టౌన్షిప్ సభ్యులు బాల్‌రెడ్డి, సీతారాంరెడ్డి, శాయిలేశ్‌లు మాట్లాడుతూ.. తాము 2003లో ప్లాట్లను కొన్నామన్నారు. తమ ప్లాట్లను ఈ మధ్య కాలంలో ఎవరో రియల్టర్ ప్లాట్ల నంబర్లు(167 నుంచి 176) వరకు కబ్జా చేసి ఫెన్సింగ్ వేశారని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న అసోసియేషన్ సభ్యులంతా కలిసి వచ్చి అక్రమంగా పాతిన కడీలను, ఫెన్సింగ్‌ను తొలగించామన్నారు. ప్లాట్ల కబ్జాపై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్లాట్ల ఓనర్లు పాల్గొన్నారు.

పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి

● వైఆర్పీ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ యెలిశాల రవిప్రసాద్



స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులతో యెలిశాల రవిప్రసాద్ తదితరులు

ఇబ్రహీంపట్నం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కేవలం ఉద్యోగులుగా గాకుండా విద్యార్థులు పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని వైఆర్‌పీ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ యెలిశాల రవిప్రసాద్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని వైఆర్‌పీ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ తరపున శనివారం 30మంది పేద విద్యార్థులకు రూ.8.15లక్షల స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. ఎంబీబీఎస్, ఇంజినీరింగ్, హైస్కూల్, ప్రైమరీ చదువుల కోసం పేద విద్యార్థులకు చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో ఈ స్కాలర్‌సిప్‌లు అందజేస్తున్నట్లు రవిప్రసాద్ తెలిపారు. మార్పు కోసం అన్నింటికంటే శక్తిమంతమైంది విద్యేనని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన, ఆలయాల పునరుద్ధరణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ఎనిమిదేళ్లుగా ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు 250 మందికి పైగా విద్యార్థులకు ఆర్థికసాయం అందజేశామన్నారు. కార్యక్రమంలో వైఆర్‌పీ ఫౌండేషన్ నిర్వాహకులు యెలిశాల హేమచంద్ర, శరత్‌చంద్ర, యామ దయాకర్, ఆడెళ్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈరనాగమ్మ ఆలయ నిర్మాణానికి
ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి రూ.లక్ష విరాళం



ఈరనాగమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

కేశంపేట, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కొండారెడ్డిపల్లిలో నిర్మించ తలపెట్టిన ఈరనాగమ్మ గుడికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి విరాళం అందించారు. షాద్‌నగర్‌లోని ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో శనివారం రూ.లక్షను ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. గుడులతో గ్రామాల్లో ప్రశాంత వాతవరణం నెలకుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలన్నారు. విరాళమిచ్చిన ఎమ్మెల్సీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు, బీఆర్ఎస్ నాయకులు యారం శేఖర్‌రెడ్డి, దినేశ్‌సాగర్, మధు, కర్ణకోట నరేందర్, మల్లేశ్‌యాదవ్, ఆంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థిని ప్రతిభ



విద్యార్థిని హారికతో ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్

కొడంగల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): జాతీయ సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షలో నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థి ప్రతిభ చాటాడని ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ తెలిపారు. జాతీయ సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ మార్చిలో నిర్వహించిన పరీక్షలో తమ పాఠశాల విద్యార్థి హారిక రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం సెమ్స్ ఫౌండేషన్ డైరెక్టర్ రామ్‌చందర్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి హారికకు ప్రావీణ్య పురస్కార్, మెమొంటో, మెడల్, శాలువాతో సన్మానించి అభినందించినట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్ రాజ్, ఉపాధ్యాయులు హారికను అభినందించారు.



నేడు సాయిచంద్ విగ్రహావిష్కరణ

తాండూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా అమరచింతలో ఈ నెల 29న(నేడు) నిర్వహించనున్న కళాకారుడు సాయిచంద్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తూర్ బాలు, ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు పిలుపునిచ్చారు. కవులు, గాయకులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని కోరారు. బడుగుల్లో సాంస్కృతిక సునామీ సృష్టించిన సాయిచంద్‌కు కళాకారులు నివాళులర్పించాలని కోరారు.

పంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్

బషీరాబాద్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): జూలై 9న దేశ వ్యాప్త సమ్మె చేపట్టనున్నందున ఎంపీడీవో కార్యాలయ సూపరిటెండెంట్ విజయకుమారికి సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం పంచాయతీ కార్మికులు నోటీసును అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ మట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికుల రెండు నెలలుగా వేతనాలు రాక దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో బషీరాబాద్ మండలాధ్యక్షులు శామప్ప, కార్మికులు చందు, భాస్కార్, లక్ష్మి, జగ్గమ్మ, భీమమ్మ, మొగులప్ప పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు



మర్పల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు యు.రవీందర్ అన్నారు. మర్పల్లి మండలంలోని బూచన్‌పల్లిలో శనివారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎల్.ప్రభాకర్‌రెడ్డి, పి.నరసింహారెడ్డి, టి.రాములు, కె.బాబు, కె.గోపాల్, బి.రంగయ్య, బి.రాజు, బి.రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రెడ్డి జేఏసీ నాయకులు

రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి

ఆమనగల్లు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రెడ్డి జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. జేఏసీ కో-చైర్మన్ హరినాథ్‌రెడ్డి, ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పెండ్యాల రాంరెడ్డిలతో కలిసి శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చామని లిక్కి శ్రీనివాస్‌రెడ్డి, అనురుద్రారెడ్డి తెలిపారు. రెడ్డి కార్పొరేషన్‌కు ఏటా రూ.2వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, హైదరాబాద్‌లో రెడ్డి సంక్షేమ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించి భవనం నిర్మించాలని వినతి పత్రంలో కోరారు. ఇందుకు వేం నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి తీసుకుపోతానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో జేఏసీ నాయకులు నర్సింహారెడ్డి, డీకే.వసంత్, గోవర్ధన్‌రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లా రెడ్డి, రవీందర్‌రెడ్డి, పుష్పలత, కృష్ణారెడ్డి, రాధిక, నాగమణి, రజిత ఉన్నారు.



రాంకీ సంస్థకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ఆద్రాస్‌పల్లి గ్రామస్తులు

ఎన్జీటీ ఉత్తర్వులు 'రాంకీ' బేఖాతర్

» కాలుష్యానికి కారకం అవుతోందని గ్రామస్తుల ఆందోళన

కీసర, జూన్ 28(ఆంధ్రజ్యోతి): నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్‌జీటీ) ఉతర్వులను బేఖాతారు చేస్తున్న రాంకీ డంపింగ్ యార్డ్ సంస్థపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి ఆద్రాస్‌పల్లి వాసులు శనివారం ఆందోళన చేశారు. డంప్ యార్డ్ నుంచి చెత్త బయటకు రాకుండా రాంకీ సంస్థ ట్యాపింగ్ చేయాలని, వ్యర్థ జలాలను పైప్‌లైన్ ద్వారా దూర ప్రాంతానికి తరలించాలన్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామాలకు సీఎస్ఆర్ నిధులతో శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు తెలిపారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా రాంకీ సంస్థ నిబంధనలు తుంగల్లో తొక్కి స్థానికంగా కాలుష్యానికి కారకం అవుతోందని ఆగ్రహంతో చేసి రోడ్డుపై ఆందోళన చేశారు. ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులొచ్చి ఆందోళనకారులకు నచ్చజెప్పారు. చివరకు గ్రామస్తులు రాంకీ సంస్థపై పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.



విద్యార్థులకు నోటు బుక్కులు అందజేస్తున్న ఏసీపీ అంజయ్య

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

చేవెళ్ల, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని చదువులో రాణిస్తే ఉజ్వల భవిషత్తు ఉంటుందని రాచకొండ ఏసీపీ(ఎస్వోటీ) అంజయ్య అన్నారు. శనివారం కౌకుంట్ల పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్కులు, స్టేషనరీ అందజేశారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ... చిన్నతనంలో పేదరికాన్ని అను భవించిన తాను క్రమశిక్షణ, లక్ష్యంతో చదువుకున్నానని చెప్పారు. అందుకే నేడు మచి స్థాయిలో ఉన్నానన్నారు. తాను పుట్టి పెరిగిన గ్రామ విద్యార్థులకు ఎంతో కొంత సహాయం చేయాలనే గ్రామాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు శివకుమార్, మొగులయ్య, కృష్ణ, మహేశ్, రమేశ్, ప్రశాంత్, కరణ్‌జీ, శ్రీకాంత్, కరుణాకర్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



పుల్ల స్రవంతికి పట్టా అందజేస్తున్న సాత్వికరెడ్డి

పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలి

మొయినాబాద్ రూరల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధితో పాటు పరిశోధనలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ, డైరెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాత్వికరెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధి హిమాయత్‌నగర్‌లో గల చైతన్య డీమ్డ్ యూనివర్సిటీకి చెందిన పుల్ల స్రవంతి ఫార్మసీ విభాగంలో 'డిజైన్ ఇన్విట్రో అండ్ ఇన్వివో ఎవల్యూషన్ ఆఫ్ కాల్షియం' అనే అంశంపై కంజర్ల నరసింహ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. దీంతో ఆమెకు పీహెచ్‌డీ వచ్చింది. శనివారం స్రవంతికి వర్సిటీ డైరెక్టర్ అండ్ పాలనాధికారి సాత్వికరెడ్డి యూనివర్సిటీలో పట్టాను ప్రదానం చేశారు. పరిశోధనపై విద్యార్థులు ప్రత్యేక దృష్టిసారించాలని ఆమె చెప్పారు. ఫార్మసీ విభాగంలో పరిశోధన చేయడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రవీందర్, డీన్ క్రిస్టోఫర్, రాజేందర్‌రెడ్డి, శంకరయ్య, జగదీష్, కుమారస్వామి, డేనియాల్, సరిత, అసిస్టెంట్ పీఆర్వో గాదె రాంబాబు పాల్గొన్నారు.



కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

సాయుధ బలగాల ఫ్లాగ్‌మార్చ్

కొడంగల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం కొడంగల్‌లో సీఐ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది సంయుక్తంగా కొడంగల్ మున్సిపాలిటీ, మండల పరిధి హస్నాబాద్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ జీవీ.సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

5వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు

షాద్‌నగర్ రూరల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు పెంచాలని చర్యలు తీసుకుంటోందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 5వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించిందని షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి తెలిపారు. మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లో భాగంగా శనివారం ఫరూఖ్‌నగర్ మండలం రాసుమల్లగూడలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగుకు రాయితీలతో ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహణకు రంగారెడ్డి జిల్లాను వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి



ఆయిల్ పామ్ మొక్క నాటుతున్న ఏడీఏ రమాదేవి, రైతులు

కేటాయించారని తెలిపారు. గత రెండేళ్లలో జిల్లాలో 635 మంది రైతుల 2,141ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారని తెలిపారు. కొత్తగా 555 మంది రైతులు 1,951 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. వీరిలో 1,259 మంది రైతులకు అనుమతి మంజూరు చేశామని చెప్పారు. శనివారం ఒక్క రోజే 19 మండలాల్లో 85 గ్రామాల్లో 154 మంది రైతుల 557 ఎకరాల్లో మొక్కలు నాటామని వివరించారు. మొక్కలకు డ్రిప్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. ఫరూఖ్‌నగర్ మండలంలో 50.5 ఎకరాల్లో మొక్కలు నాటామని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానవన అధికారిణి హిమబిందు, వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్, ఏఈఓలు తేజా, ఆయిల్ పామ్ అధికారి మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

టమాట.. లాభాల పంట

అన్ని కాలాల్లో వేసుకునే కాయగూర పంట

» అందుబాటులో మార్కెటింగ్ సౌకర్యం

» నష్టభయాలూ తక్కువే

» సాగుకు మొగ్గు చూపుతున్న రైతులు

మంచాల, జూన్ 28(ఆంధ్రజ్యోతి): టమాట పంటను సంవత్సరం పొడవునా సాగు చేయొచ్చు. ఈ పంటతో ఏ కొన్ని సందర్భాల్లో తప్పితే రైతులు నష్టపోవడం ఉండదు. మిగతా కూరగాయల్తో పోలిస్తే ప్రజలు ఎక్కువగా వినియోగించేది టమాట. అందుకే ఏడాదిలో ఎక్కువ కాలం ఈ పంటకు సాధారణం, అంతకంటే ఎక్కువ ధరే ఉంటుంది. ఈ కారణంగా రైతులకు కనీస లాభాలొస్తాయి. జాపాల, ఆరుట్ల, అస్మత్‌పూర్, బండలేమూర్ తదితర గ్రామాల్లో టమాటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఈ పంట లాభదాయకంగా ఉంటూ, నష్టభయాలు తక్కువ ఉండడం వల్లే రైతులు దీని సాగుకు మొగ్గు చూపుతున్నారు. మార్కెటింగ్ సౌకర్యంతో రవాణా ఖర్చులూ తక్కువే. డ్రిప్, మల్చింగ్ విధానంతో తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో పంట పండించుకోవచ్చు. ఆధునిక విధానంలో సాగుతో దిగుబడులూ పెరుగుతాయి. టమాట సాగుకు నీరు ఇంకే గరప నేలలు అనుకూలంగా ఉంటాయి. శీతాకాలంలో ఇసుక భూముల్లో పంట దిగుబడి ఎక్కువ. చౌడు భూములు ఈ పంటకు అనుకూలం కాదు. మేలురకం విత్తనాలతో పంట దిగుబడి ఎక్కువ. ప్రస్తుతం సిరి, లైకో, అన్నపూర్ణ, లక్ష్మి తదితర హైబ్రీడ్ వంగడాలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.

నారు పోసి నాటే సమయం..

టమాట నారు మడికి త్వరగా నీరు ఇంకే భూమిని ఎంచుకోవాలి. విత్తనాలు, మొలిచే నారు కుళ్లకుండా లీటర్ నీటిలో 3గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ వేసి నారు మడిని శుద్ధి చేయాలి. నారు మడిలో సాలుకు సాలుకు 10సెంటీ మీటర్ల దూరం ఉండేలా విత్తనాలను పలుచగా చల్లుకోవాలి. అలాగే కొన్ని నర్సరీల్లోనూ నారు అమ్ముతున్నారు. అయితే విత్తన నాణ్యత చెక్ చేసుకున్నాకే నారు కొనాలి. విత్తనాలు చల్లిన 20 నుంచి 25 రోజుల నారును నాటుకోవాలి. జూన్-జూలైలో, డిసెంబర్-జనవరి, ఫిబ్రవరి-ఏప్రిల్ నెలల మధ్య టమాట నాటుకోవచ్చు.



మార్కెట్‌కు తరలించేందుకు బాక్సుల్లో నింపిన టమాట

ఎరువుల యాజమాన్యం ఇలా...

చివరి దుక్కిలో ప్రతీ ఎకరానికి 6-8 టన్నుల పశువుల ఎరువు వేసుకోవాలి. నాటే సమయంలో 24కిలోల భాస్వరం, 24కిలోల పొటాష్ ఎరువులు వేయాలి. 48-60 కిలోల నత్రజని ఎరువును సమపాళ్లుగా వేయాలి. పూత దశలో 8-12కిలోల బోరాక్స్ చల్లితే పండ్లు పగలవు. నారునాటే ముందు దుక్కిలో ఆక్సీఫ్లోరోఫిన్ మందును లీటర్‌కు 200మిల్లీ లీటర్ల చొప్పున పిచికారి చేయాలి. భూమిలో తేమను బట్టి 7-10రోజుల వ్యవధిలో నీరు కట్టాలి. కాయలు నేలకు తాకకుండా టమాల మొక్కలను కర్రలకు కట్టాలి. ఇలా చేస్తే గాలి ఎక్కువ సోకి పూత, కాత ఎక్కువ వస్తుంది. అలాగే కాయలు నేలకు తగలవు, కుళ్లవు.

తెగుళ్లు.. సస్యరక్షణ

టమాట పంటకు నారు కుళ్లు, ఆకు ముడత వంటి తెగుళ్లు ఎక్కువగా వస్తాయి. రోగం వచ్చిన వెంటనే పంటకు ఎండోసల్ఫాన్ మందును లీటర్ నీటికి 2మిల్లీలీటర్ల చొప్పున పిచికారి చేయాలి. పొలంలో పక్షి స్థావరాలను ఏర్పాటు చేస్తే పంటను కీటకాల నుంచి కాపాడవచ్చు.

యేటా టమాట సాగు చేస్త



నేను ప్రతియేటా మిగతా పంటలతో పాటు టమాటనూ సాగు చేస్త. అన్ని పంటల కంటే నాకు టమాట సాగే లాభదాయకంగా ఉంది. కూలీలు రాక పోయినా ఇంటి మనుషులమే టమాటల్ని తెంపి మార్కెట్‌కు తరలించుకుంటాం. దిగుబడి బాగానే ఉంది. ఈ పంటతో నష్టభయం కూడా తక్కువ. కాకపోతే మార్కెట్‌కు ఎక్కువగా టమాట వస్తే మాత్రం ధర తక్కువ ఉంటుంది. ఇదొక్కటే సమస్య.

- అనిరెడ్డి మహిపాల్‌రెడ్డి, రైతు, మంచాల

విద్యుదాఘాతంతో రైతు మృతి

కోట్‌పల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో రైతు మృతిచెందిన ఘటన వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బార్వాద్‌కు చెందిన పట్లోళ్ల మహేందర్‌రెడ్డి(57) తన ఎనిమిదెకరాల్లో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం వ్యవసాయ పొలానికి వెళ్లాడు. పొలంలో ఉన్న సోలార్ తీగలపై విద్యుత్ స్తంభం నుంచి బోరు మోటార్‌కు వెళ్లే సర్వీస్ వైర్ తీగ పడింది. రైతు గమనించలేదు. కాలికి సోలార్ వైరు తగిలి విద్యుత్‌షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందాడు. గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మహేందర్‌రెడ్డికి కూతురు, కుమారుడు ఉన్నారు. అతడి భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శైలజ తెలిపారు.



మహేందర్‌రెడ్డి(ఫైల్)



పరిశీలిస్తున్న తహసీల్దార్ గౌతమ్‌కుమార్

భూ కబ్జాకు యత్నం.. కేసు నమోదు

మొయినాబాద్ రూరల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన మండలంలోని శివారు తోలుకట్టలో చోటుచేసుకుంది. సర్కారు భూమి కబ్జా చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ గౌతమ్‌కుమార్ హెచ్చరించారు. వివరాల్లోకి వెళ్తే.. తోలుకట్టలోని సర్వే నంబర్ 510లో రూ.15కోట్ల విలువైన మూడెకరాల ప్రభుత్వ భూమికి హైదరాబాద్‌కు చెందిన ఇబ్రహీం ఫెన్సింగ్, ప్రీకాస్ట్‌తో గదుల నిర్మాణానికి పూనుకున్నాడు. శనివారం తహసీల్దార్ అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఇబ్రహీం అడ్డుకోగా తహసీల్దార్ అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అసైన్డ్ భూమి అమ్మినా, కొన్నా పీవోటీ చట్టాన్ని ప్రయోగిస్తామని హెచ్చరించారు. అధికారులు రాజేష్, మహేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రగతి కాంతులు

ఆమనగల్లు, జూన్28(ఆంధ్రజ్యోతి): గ్రామాల, వ్యవసాయ రంగం అభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. 18నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని అన్నారు. ఖానాపూర్, గౌరిపల్లి గ్రామాల్లో సీడీఎఫ్ రూ.6లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శనివారం ఎమ్మెల్యే, ఆమనగల్లు ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ, ప్యాక్స్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్‌లు ప్రారంభించారు. అనంతరం పర్యటించారు. జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెల్లో మౌలిక వసతులు కల్పించాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖానాపూర్‌కు మహర్దశ వచ్చిందన్నారు. రూ.200కోట్లతో 25ఎకరాల్లో యంగ్ ఇండియా పాఠశాల నిర్మిస్తామని పేర్కొన్నారు. తలకొండపల్లి, కడ్తాల మండలాల్లో రూ. 200కోట్లతో 650 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, 8 సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో రూ.600కోట్లతో గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.నర్సింహ, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవిరఘురాములు, కాంగ్రెస్ జిల్లా, మండలాల నాయకులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మిట్టపల్లి అంజయ్య, కాడెమోని శ్రీశైలం, జి.గణేశ్, డోకూరు ప్రభాకర్‌రెడ్డి, బిక్యానాయక్, భగవాన్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, దశరథరామ్‌రెడ్డి, షాబుద్దీన్, చేగూరి వెంకటేశ్, కృష్ణ, శ్రీశైలం, బాబ, శ్రీకాంత్, అలీం, శ్రీశైలం, తాళ్ల రవీందర్, సురేందర్‌రెడ్డి, ఫరీద్, బిచ్యానాయక్, ఆరిఫ్, బాల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, రాంరెడ్డి, పాల్గొన్నారు.



హైమాస్ట్ లైట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు

నేటి నుంచి ఎస్పీఎల్



షాబాద్ పీఆర్ఆర్ మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న చంద్రశేఖర్

షాబాద్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఏఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఆదివారం(నేటి) నుంచి వారం రోజుల పాటు షాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని ట్రస్ట్ చైర్మన్ ఎలుగంటి అభిరామ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం షాబాద్‌లోని పీఆర్ఆర్ మినీ స్టేడియాన్ని పరిశీలించారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి హాజరుకానున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. ఎస్పీఎల్ క్రీడాపోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. క్రీడాప్రాంగణాన్ని సిద్ధం చేశామన్నారు. క్రికెట్ పోటీల్లో విజేతకు రూ.లక్ష, రన్నర్స్‌కు రూ.50వేలు, మూడో బహుమతి రూ.25వేలు, నాల్గో బహుమతి రూ.15వేల చొప్పున అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అశోక్, సర్దార్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ సంజీవరెడ్డి, నాయకులు సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, రాహుల్‌గుప్తా, జానీ, ఆంజనేయులు, సదానందం, సత్యంయాదవ్, సందీప్, రమేష్ తదితులు పాల్గొన్నారు.

దేశ రక్షణకు విద్యార్థులను తీర్చిదిద్దాలి

» గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

» స్వామి నారాయణ గురుకులంలో ముగిసిన ఇన్వెస్టిచర్

మొయినాబాద్ రూరల్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): భారత్‌ను విశ్వగురువుగా చేసింది ప్రధాని మోదీ అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పారు. విద్యార్థులను విద్యలో తీర్చిదిద్దడంతో పాటు దేశరక్షణలోనూ పాల్గొనేలా తయారు చేయాలని అన్నారు. మొయినాబాద్ మునిసిపల్ పరిధి ఎన్కేపల్లిలో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రెండు రోజుల పాటు జరిగే పరిచయ కార్యక్రమం(ఇన్వెస్టిచర్) శనివారం ముగిసింది. హాస్టల్ వివిధ విభాగాల పర్యవేక్షణకు విద్యార్థుల ఎంపిక కోసం నిర్వహకులు ఎన్నికలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. కుల, మత, వర్ణ, బేధాలు లేకుండా ఎన్నికలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఇంతటి పాఠశాల మన ప్రాంతంలో ఉండడం ఆనందదాయకం అన్నారు. విద్యార్థి దశ నుంచే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుంటూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలని సూచించారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని, దేశం మెచ్చేలా విద్యార్థులు తయారు కావాలన్నారు. నైతికంగా, శరీరకంగా, బలంగా ఉండాలని సూచించారు. స్వామినారాయణ్ గురుకుల్‌లో విద్య, సంస్కృతి సంప్రదాయాలు నేర్పడం అభినందనీయన్నారు. స్వామీజీలు హరివల్లభ్ దాస్, గుణప్రియ, సద్గుర, సుఖ్‌వల్లభ్‌లు ఆధ్యాత్మిక సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో డిగ్రీ హాస్టల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం గురుకుల్ స్వామీజీలు రాజాసింగ్‌కు జ్ఞాపికతో సత్కరించారు.



రాజాసింగ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న స్వామిజీలు

దయనీయం

• తరలింపు వాహనాల్లేక వ్యర్థాలను భుజాన మోసిన కార్మికులు

వికారాబాద్ మునిసిపాలిటీ దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతోందనేందుకు నిలువెత్తు నిదర్శనం ఈ చిత్రం. పారిశుధ్య సేకరణకు ఉపయోగించే ట్రాక్టర్లు, ఆటోలు సరిగ్గా లేక కాలనీల్లో జమైన చెత్తను కార్మికులు ఓ సంచిలో వేసుకొని భుజాలపై ఎత్తుకెళ్తున్నారు. పట్టణంలోని బీటీఎస్ కాలనీలో కన్పించిందీ దృశ్యం. మునిపాలిటీకి ప్రత్యేక నిధులు లేక, వచ్చే సాధారణ నిధులనూ అధికారులు స్వార్థ ప్రయోజనాలకు వినియోగించడంతో కార్మికుల రోజువారీ విధులకు సౌకర్యాలను చేకూర్చడం లేదు.

- వికారాబాద్, జూన్ 28(ఆంధ్రజ్యోతి)



బీటీఎస్ కాలనీలో భుజాలపై చెత్తను తీసుకెళుతున్న మునిసిపల్ కార్మికులు

టీడీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా వెంకటేశ్‌గౌడ్



కమిటీ సభ్యులను అభినందిస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నంలో శనివారం జరిగిన సమావేశంలో టీడీపీ మున్సిపాలిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గరిగె వెంకటేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా జంపాల భిక్షపతి, పేరాల శేఖర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పుబ్రహ్మణ్యంచారి, భూసాని ప్రభాకర్, ఇబ్రహీం, కార్యదర్శులుగా తాళ్ల యాదయ్య, నర్సింహాచారి, కోశాధికారిగా ముమ్మడి శ్రీనివాస్‌చారిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి, చింతకింది చక్రపాణి, కొంగరి వెంకట్‌రెడ్డి, రామనాథం గుప్త, పొంగలి కృష్ణ, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా రాజు



కందుకూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కందుకూరు గ్రామానికి చెందిన కొమ్మగళ్ల రాజు సీపీఐ మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని ఓ కన్వెన్షన్‌హాల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన కందుకూరు 12వ మహాసభను పురస్కరించుకొని శనివారం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి దత్తూనాయక్ తెలిపారు. కార్యదర్శిగా కొమ్మగళ్ల రాజు తో పాటు 9మంది కౌన్సిల్ సభ్యులు 5మమంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. మూడు సంవత్సరాల వరకు ఈ కమిటీ కొనసాగనున్నట్లు తెలిపారు. రాజు మాట్లాడుతూ తనను మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిరుపేదల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేయడానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

మహేశ్వరం మండల కార్యదర్శిగా దేవేందర్‌గౌడ్



మహేశ్వరం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): సీపీఐ మహేశ్వరం మండల కార్యదర్శిగా మండలంలోని తుమ్మలూరుకు చెందిన దేవేందర్ గౌడ్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సీపీఐని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కార్మికుల హక్కుల సాధనకు కూడా తమ వంతు ప్రయత్నం చేస్తానన్నారు. తమపై నమ్మకంతో పార్టీ మండల బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు.

ప్రతీ ఒక్కరు నాలుగు మొక్కలు నాటాలి

యాచారం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రతీ వ్యక్తి నాలుగు మొక్కలు నాటి ఎండిపోకుండా కాపాడుకోవాలని, మొక్కలు నాటిన వ్యక్తులు వాటిని దత్తత తీసుకొని కాపాడడం విధిగా భావించాలని యాచారం ఎంపీడీవో రాధారాణి అన్నారు. శనివారం ఆమె మండలంలోని చిన్నతూండ్లలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసి వందశాతం పన్నులు వసూలుచేయాలని, తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని కార్యదర్శి లతను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఇసుక కోసం ఇబ్బంది పడరాదన్నారు. ఎంపీవో శ్రీలత, ఏపీవో లింగయ్య, కార్యదర్శి లత తదితరులున్నారు.

ఎంపీడీవో రాధారాణికి కాంగ్రెస్ నాయకుల సన్మానం



యాచారం ఎంపీడీవోగా నియమితులైన రాధారాణిని శనివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మస్కు నర్సింహాతో పాటు పలువురు నాయకులు ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేసి సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా చొరవ తీసుకోవాలన్నారు. ఏఎంసీ డైరెక్టర్ ఎండీ అక్బర్, నాయకులు వరికుప్పల తిరుమలేష్, పాండురంగారెడ్డి, రాజయ్య, బోడ కృష్ణ తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ఆమనగల్లు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తారని, స్కూళ్ల బలోపేతానికి స్థానికులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని ఎంఈవో పాండు కోరారు. ఆమనగల్లు మండలం చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం రాంచందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పాండు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు, సౌకర్యాల కల్పన తదితర విషయాల గురించి చర్చించారు. గ్రామానికి చెందిన తెల్లమల్ల రవికుమార్ వంట ఏజెన్సీ నిర్వాహకులకు సమకూర్చిన రూ.5వేలు ఎంఈవో చేతుల మీదుగా అందజేశారు. టీచర్ విజయ, సీఆర్పీ కిషన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

షాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమై విద్య అందుతుందని మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మాచన్‌పల్లి ప్రాథమిక పాఠశాలల్లో 1వ తరగతి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన పట్లోళ్ల రాంరెడ్డి విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ అందజేశాడు. గ్రామానికి చెందిన మల్లేష్ దేశనాయకుల ఫొటోలు, రాజేందర్ ఒక ఫ్యాన్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని, ఇక్కడ పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందుతుందన్నారు. టీచర్లు రవి, రామినాయుడు, మనీల, గ్రామస్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటుబుక్స్ అందిస్తున్న ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, రాంరెడ్డి

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

(ఐదో పేజీ తరువాయి)

రైతు రెండు ఆవులను పెంచుకోవాలని సూచించారు. రెండు ఆవుల గోమూత్రంతో 50 ఎకరాల్లో పంటలు సాగు చేసుకోవచ్చని చెప్పారు. ప్రస్తుతం కూరగాయలు హైదరాబాద్‌కు సరిపోవడం లేదని, ఈ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. అలాగే పాల ఉత్పత్తిని పెంచాలని సూచించారు.

మందుల పిచికారీకి డ్రోన్ ఇప్పించాలి

మందులు పిచికారి చేసేందుకు రైతులందరికీ కలిపి ఓ డ్రోన్ ఇప్పించాలని రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి మంత్రి తుమ్మలను కోరారు. పంట ఉత్పత్తి అయినప్పుడు మార్కెట్‌లో ధర ఉండటం లేదని, మిగతా సమయంలో ఉంటుందని తెలిపారు. దేవుని ఎర్రవల్లి గ్రామంలో 2006లో రైతు సంఘం ఏర్పాటు చేసుకున్నామని, సంఘం ఖాతాల్లో రూ. 40 లక్షల వరకు జమ ఉన్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పొలాల వద్ద రైతులు భోజనం చేసుకునేందుకు, సేద తీరేందుకు, ఎండ, వానకు రక్షణగా చిన్న గదులు నిర్మించాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే బోయిన్‌పల్లి మార్కెట్‌లో దళారీ వ్యవస్థ కొనసాగుతోందన్నారు. గతంలో తూకం బ్యాగుల విషయంలో గొడవ జరిగిన ఘటనలో రైతులపై కేసులు నమోదు చేయించారని, తనపై కూడా కేసు ఉందని ఆయన తెలిపారు. రైతుల కష్టాలు తెలిసి మంత్రి తుమ్మల జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా ఉంటే బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హార్టికల్చర్, సెరికల్చర్ డైరెక్టర్ యాస్మిన్‌బాషా, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఉద్యానశాఖ అధికారి సురేష్ బాబు, వ్యవసాయాధికారి నర్సింహారావు, వ్యవసాయ సహాయ సంచాలకులు పి.రామకృష్ణ, సీఈవో ఎం.రామ్మోహన్‌రావు, ఆ యిల్, గ్యాస్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, ఏఎమ్‌సీ చైర్మన్లు పెంటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, సురేందర్, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, ఆగిరెడ్డి, వసంతం, మా జీ సర్పంచ్‌లు మాణిక్యరెడ్డి, అంజయ్య, ఆర్డీవో చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, తహసీల్దారు తదితరులున్నారు.

ఒకేరోజు 30,495 మొక్కలు

ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలో ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. 19 మండలాలు, 85 గ్రామాల్లో 152 మంది రైతుల పొలాల్లో 3094 మొక్కలు ఒకే రోజు నాటారు. ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లిలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. చింపుల సత్యనారాయణరెడ్డికి చెందిన 21ఎకరాల పొలంలో 1075 మొక్కలను ఎమ్మెల్యే యాదయ్య, రాష్ట్ర హార్టికల్చర్, సెరికల్చర్ డైరెక్టర్ యాస్మిన్‌బాషాతో కలిసి నాటారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండలం బోడకొండ గ్రామంలో సపావత్ బిచ్యా నాయక్ పొలంలో 114 మొక్కలు 2.5ఎకరాల్లో నాటారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరై మొక్కలు నాటారు. అలాగే తలకొండపల్లి మండలం చీపునూతలలో నర్సింహారెడ్డి పొలంలో 500మొక్కలను పది ఎకరాల్లో నాటా రు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలో 87 ఎకరాల్లో మూడు మండలాల్లో 10 గ్రామాల్లో 13 మంది రైతుల పొలాల్లో 2620 మొక్కలు నాటారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 175 ఎకరాల్లో ఆరు మండలాల్లో 36 గ్రామాల్లో 60 మంది రైతుల పొలాల్లో మొత్తం 9,980 ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు.

రైతులకు అధిక లాభాలు



తలకొండపల్లి, చీపునుంతలలో ఆయిల్‌పామ్ మొక్క నాటుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

తలకొండపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చునని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలో శనివారం ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా 18 మంది రైతులకు చెందిన 74.25 ఎకరాలలో ఆయిల్‌పామ్ మొక్కల పెంపకం చేపట్టారు. చీపునుంతలకు చెందిన రైతు నర్సింహారెడ్డి వ్యవసాయ పొలంలో హెచ్‌వో హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గీతా నర్సింహ, నాయకులు, అధికారులతో కలిసి ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. అనంతరం చీపునుంతల సమీపంలోని అమ్రాయిచెరువు ను ఎమ్మెల్యే పరిశీలించారు. అలుగుపై బ్రిడ్జి నిర్మించాలని స్థానిక రైతులు ఆయనకు వినతి పత్రం ఇచ్చారు. మండల ప్రత్యేకాధికారి నాగరత్నం, ఎంపీడీవో శ్రీకాంత్, ఉద్యాన శాఖ అధికారి హిమబిందు, ఏవో రేణు కచక్రవర్తి, వాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీ ఏరియా మేనేజర్ ప్రమోద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య, అజీమ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాసు శ్రీనివాస్‌రెడ్డి, గుజ్జల మహేశ్, శ్రీశైలం, రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులున్నారు.

సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

కందుకూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ తోటల సాగుకు మంజూరు చేస్తున్న రాయితీలను ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణానాయక్, పీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిలు అన్నారు. మండలంలోని సరస్వ గూడకు చెందిన జి.పాండురంగారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో శనివారం ఆయిల్‌పామ్ మొక్కలను ఎంపీడీవో సరిత, ఏఎంసీ వైస్ చైర్మన్ యాదయ్యలతో కలిసి నాటారు. సరస్వతిగూడలోని పాండురంగారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటినట్లు తెలిపారు. ఉద్యనవన శాఖ మండల అధికారి సౌమ్య లేమూరు మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్‌రెడ్డి, నాయకులు సరికొండ జగన్, రాజేష్‌గౌడ్, సురేందర్, యుగేందర్ గౌడ్, పుష్పదర్శన్, కార్యదర్శి, రైతులు ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

యాచారం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఖాళీగా ఉండే భూముల్లో ఆయిల్‌పామ్ మొక్కలు పెంచి ఆర్థిక ఇబ్బందులు తొలగించుకోవాలని మండల వ్యవసాయాధికారి రవినాథ్ రైతులను కోరారు. మల్కీజ్‌గూడలో చెనమోని సత్యమ్మ భూమిలో మొక్కలు నాటారు.

సీఎంఆర్‌ఎఫ్.. పేదలకు వరం

షాద్‌నగర్ అర్బన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం సీఎంఆర్‌ఎఫ్ వరంలా పనిచేస్తున్నదని ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. క్యాంపు ఆఫీసులో శనివారం 24 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.12లక్షల 28వేల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్పొరేట్ వైద్యం పొందుతున్న పేదలకు సైతం సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఆర్థిక సాయం చేస్తున్నామని వివరించారు.

ఆలయాల అభివృద్ధికి నిధులు

షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎలికట్ట భవానీమాత ఆలయం, చౌదమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయం, మామిడిపల్లి రామాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఒక్కొక్క ఆలయానికి రూ.50లక్షలు మంజూరు చేయించినట్టు వెల్లడించారు. ఈ నిధులతో ఆలయాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలను పెంచడానికి వినియోగించాలని సూచించారు. ఎమ్మెల్యేను దేవాదాయశాఖ ఈవో శివకుమార్, భవానీమాత ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రాజు, హనుమాన్ దేవాలయం అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఎం. శ్రీశైలం, ఎలికట్ట మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీశైలంలు సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.

స్కూల్ బ్యాగులు, నోట్‌పుస్తకాల పంపిణీ



బ్యాగులు, నోట్ పుస్తకాలు అందజేసిన పాల్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యులు

ఇబ్రహీంపట్నం, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మండలం ఏన్గల్‌గూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పాల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, నోట్‌పుస్తకాలు, స్టేషనరీ పంపి ణీ చేశారు. రెండేళ్లుగా పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తమ వంతుగా సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని ఫౌండేషన్ సభ్యులు బొడ్డు బాల్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ప్రధానోపాధ్యాయుడు కిరణ్‌కుమా ర్, టీచర్లు నర్సింహ, అంగన్‌వాడీ టీచర్ శోభ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఆమనగల్లు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అలీం, రఫీ, నాజర్, ఫరీద్‌లు అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వార్డు ఆఫీసర్ గౌతమితో కలిసి భూమిపూజ చేశారు. కాలనీవాసులు తదితరులున్నారు.



ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

తిమ్మాపూర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి



ఎంపీకి వినతిపత్రం ఇస్తున్న నర్సింహగౌడ్, బీజేపీ నాయకులు

కొత్తూర్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్(చేగూర్ చౌరస్తా) వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలని కోరుతూ బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ కో-కన్వీనర్ అమడపురం నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఎంపీ డీకే అరుణను ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. 44వ జాతీయ రహదారి 6 లేన్ల విస్తరణలో భాగంగా స్టేషన్ తిమ్మాపూర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. స్టేషన్ తిమ్మాపూర్ చౌరస్తా నుంచి చేగూర్ చౌరస్తా వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేపడితే ప్రజలకు వీలుగా ఉంటుందన్నారు. చేగూర్ చౌరస్తా నుంచి తిమ్మాపూర్ మీదుగా వివిధ మండలాలకు చెందిన చాలా గ్రామాలు ఉన్నాయని, కన్హా శాంతివనం కూడా ఈ పరిధిలోకే వస్తుందన్నారు. హైదరాబాద్, షాద్‌నగర్ ప్రాంతాల నుంచి వేలాది వాహనాలు వచ్చివెళ్తుంటాయన్నారు. దాంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. చేగూర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే ప్రజలకు సమస్యలు దూరమవుతాయని పేర్కొన్నారు. స్పందించిన ఎంపీ డీకే అరుణ ఫోన్‌లో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో మాట్లాడారని నర్సింహగౌడ్ పేర్కొన్నారు. త్వరలో పరిశీలన చేస్తామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు రణధీర్‌గౌడ్, నాయకులు విజయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌చారిలు ఉన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



షాబాద్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు మిట్ట రవీందర్, రాచ ప్రభాకర్‌రెడ్డిలను సన్మానించి, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీవీ నర్సింహారావుకు ఘన నివాళి

షాద్‌నగర్ అర్బన్/కడ్తాల్/తలకొండపల్లి/షాబాద్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తొలి తెలుగు ప్రధాని పీవీ నర్సింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతోనే దేశం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పీవీ 104వ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. జి.బాల్‌రాజ్‌గౌడ్, చెన్నయ్య, తిరుపతిరెడ్డి, బస్వం, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జమ్ము ద్ఖాన్, మోహన్, మురళీమోహన్, అశోక్, శ్రీనునాయక్, ప్రవీణ్, శేఖర్ తదితరులున్నారు. పీవీని జాతి ప్రజలు ఎన్నటికీ మరువరని డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు ఏఎంసీ చైర్‌పర్సన్ గీతానర్సింహలు అన్నారు. కడ్తాల మండల కేంద్రంలో పీవీ జయంతిని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేగూరి వెంకటేశ్, యాదగిరిరెడ్డి, సత్యం యాదవ్, బిక్కునాయక్, శంకర్, యాదయ్య గౌడ్, తదితరులున్నారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పీవీ జయంతి నిర్వహించారు. డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, తదితరులున్నారు. తలకొండపల్లి మండలం వెల్జాలలో ఏఎంసీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పీవీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అజీజ్, శ్రీనివాసమూర్తి, కృష్ణయ్యగౌడ్, ఆరీఫ్, లింగం యాదవ్, కిరణ్ గౌడ్, మల్లేశ్, లక్ష్మణ్, తదితరులున్నారు. పీవీ తెచ్చిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేశాయని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. పీవీ జయంతి వేడుకలను షాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, సర్దార్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ సంజీవరెడ్డి, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, రాహుల్ గుప్తా, జానీ, అంజనేయులు, సదానందం, సత్యంయాదవ్, శ్రీనివాస్, తదితరులున్నారు.



షాద్‌నగర్ అర్బన్ : పీవీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



తలకొండపల్లి : వెల్జాల్‌లో నిర్వహించిన పీవీ జయంతి వేడుకల్లో నాయకులు

క్రైం కార్నర్

ఆలయంలో చోరీ.. నిందితుడి అరెస్టు

● 16 గంటల్లో దుండగుడిని పట్టుకున్న పోలీసులు



పోలీసుల అదుపులో నిందితుడు, వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై శ్రీకాంత్

తలకొండపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలోని శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో జరిగిన చోరీ కేసును పోలీసులు 16 గంటల వ్యవధిలోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. చోరీకి పాల్పడ్డ వ్యక్తి ఆమనగల్లు పట్టణానికి చెందిన ముక్కిరి లక్ష్మణుడిగా గుర్తించారు. తలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కేసు వివరాలు ఎస్సై శ్రీకాంత్ వెల్లడించారు. చుక్కాపూర్‌లోని శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పూజారి ఆంజనేయ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్రైమ్ కానిస్టేబుల్ జాషువా సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన ముక్కిరి లక్ష్మణుడు కొంత కాలంగా మద్యానికి అలవాటు పడ్డాడు. మేస్త్రీగా పనిచేసినా డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. ఈక్రమంలో చుక్కాపూర్ దేవాలయంలో చోరీకి పాల్పడ్డాడు. గతంలో మాడ్గుల మండలం పడమటి తండా, పెద్ద మాడ్గుల, ఆమనగల్లు మున్సిపాలిటీ ఎర్రబీక్యతండా దేవాలయాలలో దొంగతనాలను పాల్పడ్డట్లు శ్రీకాంత్ వెల్లడించారు. నిందితుడి నుంచి 10,500 నగదు, సెల్‌ఫోన్ స్వాధీనంచేసుకొని శనివారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చోరీ కేసు ఛేదనలో కీలక పాత్ర వహించిన క్రైమ్ కానిస్టేబుల్ జాషువా ఎస్సై శ్రీకాంత్ అభినందించి క్యాష్ రివార్డు అందజేశారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మాడ్గుల, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఇంట్లో గొడవపడి ఇంటి నుంచి బయట కెళ్లిన వ్యక్తి ఉరేసుకొని మృతిచెందిన ఘటన మండలంలోని నర్సాయపల్లిలో చోటుచేసుకుంది. సీఐ వేణుగోపాల్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన కడారి అంజన్‌కుమార్(35) శుక్రవారం ఇంట్లోకి చికెన్ తెస్తానని కుటుంబ సభ్యుల నుంచి వెయ్యి రూపాయలు తీసుకొని బయటకు వెళ్లి రాత్రి వరకూ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు శనివారం ఉదయం అంజన్‌కుమార్ కోసం తెలిసినవారు, బంధువుల వద్ద వెతికారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, కోల్కులపల్లి, అప్పారెడ్డిపల్లి గ్రామాల మధ్య అన్నదార్ గుట్టకు వెళ్లి ఓ చెట్టుకు లుంగీతో ఉరేసుకొని మృతిచెందాడని సీఐ తెలిపారు. ఈమేరకు మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. అంజన్‌కుమార్‌కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భట్టు కిషన్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

అక్రమంగా ఇసుక తరలింపు.. ట్రాక్టర్ సీజ్

మాడ్గుల, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కలకొండ సమీపంలో శనిగల వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్ ఎండీ జానీపై కేస నమోదు చేసినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంతో యువకుడికి గాయాలు

కందుకూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితులు కందుకూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కందుకూరు గ్రామానికి చెందిన కోడిగంటి మల్లేష్(20) శనివారం ఉదయం కందుకూరు నుంచి మండల కేంద్రానికి తన కుమార్తెను బైక్‌పై ఆస్పత్రికి తీసుకువస్తుండగా కమలమ్మ గడ్డ సమీపంలో ఆటో బైక్‌కు అడ్డురావడంతో మల్లేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన కూతురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు మల్లేష్‌ను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



ధోలియా(ఫైల్)

ఆదిభట్ల, జూన్ 28(ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆదిభట్ల పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం, బొమ్మనపల్లి తండాకు చెందిన కేతావత్ ధోలియ(55) ఈనెల 27న తన కుమారుడు నివాసం ఉండే బాలాపూర్ మండలం, నాదర్గుల్‌కు భార్యతో కలిసి వచ్చాడు. అదేరోజు రాత్రి సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దాంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారిని, బంధువులను విచారించినా ఫలితం లేకపోవడంతో ఆదిభట్ల పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లక్ష్యం 78.54 లక్షలు

(ఐదో పేజీ తరువాయి)

డీఆర్‌డీఏ, అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఈనెల చివర్లో మొక్కలు నాటాలనే లక్ష్యంతో అధికార యంత్రాంగం ముందుకు సాగుతోంది. వన మహోత్సవాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సి. నారాయణరెడ్డి దిశానిర్దేశం చేశారు.

జిల్లాలో 78.54 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

11 విడత వన మహోత్సవంలో జిల్లాలో 78.54 లక్షలు నాటేందుకు ఆయా ప్రభుత్వ శాఖలకు టార్గెట్ విధించారు. అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అన్ని శాఖలను భాగస్వామ్యం చేస్తున్నారు. ఈసారి డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 3,31,9434, అటవీశాఖ ఆధ్వర్యంలో 7,38,629, జిల్లా విద్యాశాఖ 1,31,898 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించారు. వ్యవసాయశాఖకు 4,52,850, నీటిపారుదల శాఖకు 1,09,915, సరూర్ నగర్ ఎక్సైజ్ శాఖకు 46164, శంషాబాద్ ఎక్సైజ్‌శాఖకు 46164 మొక్కలు నాటాలని టార్గెట్ విధించారు. డీఎంహెచ్‌వో 9233. పరిశ్రమల శాఖకు 2,30822, ఉద్యానశాఖకు 1,80,261, దేవదాయశాఖకు 9233, సాంఘిక సంక్షేమ శాఖకు 9,233, గిరిజన సంక్షేమ శాఖకు 4,616, మైన్స్ శాఖకు 8,7932, మార్కెటింగ్ శాఖ 9233, సివిల్‌సప్లయ్ శాఖకు 4,616 మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించారు. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు కలిపి మొత్తం 24,63,767 మొక్కలు నాటేలా లక్ష్యం విధించారు.

ప్రతీ ఇంటికి మొక్కల పంపిణీ

వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఇంటికి మొక్కలు పంచనున్నారు. ప్రజల ఇష్టం మేరకే వారికి నచ్చిన మొక్కలు అందజేయాలని భావిస్తున్నారు. గులాబీ, మందార, గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసీ, ఈత, డ్రాగన్, ఔషధ మొక్కలు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్థలాలు, అటవీ ప్రాంతాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, పరిశ్రమలు, కాలేజీల ఆవరణాల్లో విస్తృతంగా మొక్కలు నాటనున్నారు. ఇందుకోసం జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువజన సంఘాల సహకారం తీసుకోనున్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

తలకొండపల్లి, జూన్ 28(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాడేమోని శ్రీశైలం అన్నారు. శనివారం మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన వారికి శ్రీశైలం వాటిని అందజేశారు. గతంలో పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డులు కూడ జారీ చేయలేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.